పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఖిలా వరంగల్, జనవరి 17: ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం.. నినాదంతో ఈ ఏడాది జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ ఆర్టీవో రంగారావు, ఎంవీఐ రవీందర్ బుధవారం ఆవిష్కరించారు. వచ్చే నెల 14 వరకు భద్రతా మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఈ నెల 1 వరకు 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. అలాగే, ఓటరుగా నమోదు కానివారు, చిరునామా తదితర సవరణలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 20, 21వ తేదీలో ప్రత్యేక పనిదినాల్లో ఆయా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఖిలా వరంగల్, జనవరి 17: మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 5, 8వ తరగతితో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులు గురువారం నుంచి వచ్చే నెల 6వ వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డీ సౌజన్య తెలిపారు. ఏప్రిల్ 24 నుంచి 30 వరకు అభ్యర్థుల ఎంపిక, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. మే 1 నుంచి 10 వరకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ ప్రాసెస్ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 0870-2980533, 9398860995 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ

కోడి మల్లేశ్

ఖానాపురం, జనవరి 17: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందగిరి రజినీకాంత్, ప్రధాన కార్యదర్శిగా దోనాల కృపాకర్, ఉపాధ్యక్షుడిగా కే విష్ణు, కార్యదర్శులుగా కుసుమ శ్రీను, ఎండీ సమీద్, కోశాధికారిగా ఎస్‌కే జాఫర్, ముఖ్య సలహాదారులుగా నాగుల రమేశ్, కార్యవర్గ సభ్యులుగా గుండ్లపెల్లి శ్రీనివాస్, కుందె ప్రభాకర్, సతీశ్, లక్ష్మయ్య ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా బుధరావుపేటకు చెందిన కోడి మల్లేశ్, ప్రచార కార్యదర్శిగా ఎస్‌కే సలీంను ఎన్నుకున్నారు.

దైవదర్శనానికి వెళ్లొచ్చేసరికి.. ఇల్లు గుల్ల

ఇంట్లో చోరీ • 11 గ్రాముల బంగారం, 20 తులాల వెండి అపహరణ

ఖానాపురం, జనవరి 17: మండల కేంద్రానికి చెందిన కుసుమ రాధమ్మ ఇంట్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 11 గ్రాముల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలను అహరించుకుపోయారు. ఎస్సై మాధవ్‌గౌడ్ కథనం ప్రకారం.. సంక్రాంతి పండుగ సందర్భంగా తన కుమారుడితో కలిసి రాధమ్మ ఈ నెల 14న దైవదర్శనం కోసం వేములవాడకు వెళ్లింది. 16న రాత్రి ఇంటికి చేరుకున్నారు. అప్పటికే ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ట్రంక్ పెట్టెను పగులగొట్టి అందులోని 11 గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. బుధవారం సీఐ పుల్యాల కిషన్, ఎస్సై మాధవ్‌గౌడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యాదమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to lean to tille Racha Gnaneshwar, S/o. Sanjeevaiah, Age: 29 years. Occ: Private employee, R/o: H.No, 2-40, Koppur village Bheemadevarapally mandal of Warangal urban dist (Presently now Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Koppur village the survey number 425, a house bearing number 2-40 open place to an extent of 513.88 Square yards its equivalent to an extent of 429.67 Square meters, in which a constructed RCC house was to an extent of 434.62 Square feet's, and tiled house was to an extent of 434.62 Square feet's, within the boundaries. East: 12 feet's width Road, West: House of Racha Suraiah, North: GP Road, South: House of Racha Rajamouli, Is situated at Koppur village Bheemadevarapally mandal of Hanamakonda dist

Date:17-01-2024

Sd/-**G.LAXMANA MURTHY**
Advocate
Huzurabad. Cell: 9440369866

పోస్టర్ ఆవిష్కరణ

కరీమాబాద్, జనవరి 17: వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో చేపట్టిన్న బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన పోస్టర్‌ను బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించారు. బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు బుధవారం ఆయనను కలిసి ఆహ్వానించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-323107

TO-LET

★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447

NTW-323115

WANTED

jobs Apply Now!

డ్రైవర్ కావలెను

★హన్మకొండ, బాలసముద్రంలో కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. వెంటనే సంప్ర : సెల్: 9908117447

NTW-323114

WANTED

★త్రివేణి హోండేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

తిరుగు పయనం రద్దీ..

ప్రయాణికులతో రద్దీగా ఉన్న హనుమకొండ బస్‌స్టేషన్

- హనుమకొండ బస్ స్టేషన్ కిటకిట
- హైదరాబాద్ రూట్‌లో భారీగా ప్రయాణికులు
- ఇతర రూట్లలో సరిపడా బస్సులు లేక ఇబ్బందులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 17 : సంక్రాంతి పండుగ ముగియడంతో జనం సొంత ఊళ్ల నుంచి నగరాలకు తిరుగు పయనమయ్యారు. హనుమకొండ బస్ స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా కనిపించింది. సరిపడా సంఖ్యలో బస్సులేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి వరంగల్ గ్రామీణ ప్రాంతాల నుంచి జనం హైదరాబాద్, వరంగల్ నగరానికి తరలుతున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిశాయి. వరంగల్ రీజియన్‌లోని పరకాల, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, తొర్రూర్, నర్సంపేట బస్‌స్టేషన్లు, ప్రధానంగా హనుమకొండ బస్‌స్టేషన్ బుధవారం ప్రయాణికులతో నిండిపోయాయి. బస్సుల కోసం జనం బస్‌పాయింట్ల వద్ద బారులు తీరారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ముగియడంతో జనం తిరుగు పయనమయ్యారు. బస్సుల్లేక ప్రయాణికులు గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, హైదరాబాద్ రూట్‌లో ప్రయాణికులు భారీగా సంఖ్యలో వెళ్లారు. హనుమకొండ బస్‌స్టేషన్‌లోని హైదరాబాద్ పాయింట్ల వద్ద బస్సుల కోసం జనం క్యూకట్టారు. సెలవులు ముగియడంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రైవేట్ ఉద్యోగులు వేలాదిగా తరలి వెళ్లేందుకు హనుమకొండ బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఒక్క బుధవారం రోజే గతంలో ఎన్నడూ లేని విధంగా ఉదయం నుంచి రాత్రి వరకు సుమారు 500 ట్రిప్పులు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్ రూట్లలో నడిపినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్‌తో మరో 100 సర్వీస్‌లు హైదరాబాద్ మీదుగా బెంగళూర్, విజయవాడ, తిరుపతి, నెల్లూరు, శ్రీశైలం, మిర్యాలగూడ, ఇతర దూర ప్రాంతాలకు నడిపారు. వరంగల్ రీజియన్‌లో ఆర్టీసీ, అద్దె, సిటీ బస్సుల మొత్తం 930 ఉన్నాయి. వాటిలో సగానికి పైగా హైదరాబాద్ రూట్‌కే కేటాయించారు. గ్రామీణ ప్రాంతాలకు నడుస్తున్న సర్వీస్‌లను రద్దు చేసి హైదరాబాద్ రూట్‌లో నడపడంతో గ్రామీణ ప్రజలు అవస్థలు పడ్డారు. ముఖ్యంగా ములుగు, ఏటూర్‌నాగారం, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూర్, పాలకుర్తి, ధర్మసాగర్, పరకాల, రేగొండ, వరంగల్ సిటీ ప్రయాణికులు బస్సుల కోసం రోడ్ల మీద గంటల తరబడి నిరీక్షించారు.

పీఎం రాష్ట్రీయ బాల పురస్కారానికి లక్ష్మీప్రియ ఎంపిక

హనుమకొండ, జనవరి 17: పీఎం రాష్ట్రీయ బాల పురస్కారం-2024కు కూచిపూడి నృత్యంలో ఎంపికైన హనుమకొండ నగరానికి చెందిన పెండ్యాల లక్ష్మీప్రియ కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవాం అభినందించారు. ఈనెల 22 న్యూ ఢిల్లీలో జరిగే పురస్కారాల సభలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకోనున్నట్లు లక్ష్మీప్రియ తెలిపింది. కలెక్టరేట్‌తోపాటు జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ ఉన్నారు.

రోజువారీ లక్ష్యాన్ని సాధించాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్/న్యూశాయంపేట, జనవరి 17 : పన్నుల సేకరణలో రెవెన్యూ సిబ్బంది రోజువారీ లక్ష్యాలను సాధించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం ఆయన రెవెన్యూ కాలనీలోని రామాలయం వీధిలో విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ అధికారి సుదర్శన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రజినీ, బిల్ కలెక్టర్ల పనితీరును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బిల్ కలెక్టర్లు బడా బకాయిదారుల నుంచి రావాల్సిన పన్నులపై దృష్టిసారించాలన్నారు. డిప్యూటీ కమిషనర్, రెవెన్యూ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆస్తి, నీటి పన్ను సేకరణపై పురోగతికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాగా, భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనులను పరిశీలించిన కమిషనర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు. పనులు సూచించినట్లుగా సాగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. నిర్వహణ ఏజెన్సీ సుచిర్ ఇండియా సంస్థ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, లైటింగ్, శానిటేషన్, పచ్చదనం పెంపు అనుకున్నట్లుగా కావడంలేదని, ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కుడా సీపీవో అజిత్‌రెడ్డి, వేణుగోపాల్, భీమ్‌రావు, రఘు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి 'బాలవికాస' సభలు

న్యూశాయంపేట, జనవరి 17 : ఫాతిమానగర్‌లో బాలవికాస పీటీటీసీ (ట్రైనింగ్ సెంటర్)లో గురువారం నుంచి మహాసభలు నిర్వహించనున్నట్లు బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి తెలిపారు. బాల వికాస వ్యవస్థాపకురాలు బాలథెరిసా జింగ్రాస్ అధ్యక్షత వహించనున్నట్లు పేర్కొన్నారు. 3,500 మంది తాగునీటి శుద్ధీకరణ పథక సభ్యులతో, ఈ పథక కమిటీల మహాసభ, 19న 3వేల మంది మహిళా లీడర్లతో రాష్ట్రస్థాయి మహిళా మహాసభ, 20న వెయ్యి మంది సేంద్రియ రైతులతో సేంద్రియ రైతు మహాసభ నిర్వహించనున్నట్లు వివరించారు. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్వినీరెడ్డి, కేఆర్ నాగరాజు, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పాల్గొంటారని తెలిపారు.

సూపరింటెండెంట్‌కు సన్మానం

వరంగల్ చౌరస్తా, జనవరి 17: ఎంజీఎం దవాఖానలో దివ్యాంగులకు ప్రత్యేక ఓపీ విభాగాన్ని ఏర్పాటు చేసి సమర్థవంతంగా సేవలందిస్తున్న ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను దివ్యాంగ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు సత్కరించారు. బుధవారం దివ్యాంగుల ఓపీ విభాగంలో జిల్లా అధ్యక్షుడు బిల్లా మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓపీ సేవలను పరిశీలించారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను చంద్రశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు ప్రసాద్, శ్రీనివాస్, వైద్యాధికారి ఆశాదేవి, సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నున్న నర్సమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామకృష్ణ, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఏ స్వరూప, ఎం శివాజీ, ఉమారాణి, వాసుదేవరెడ్డి, వై కృష్ణ, రామిడి రవీందర్, గుండ ప్రభాకర్, జన్ను మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

చెన్నారావుపేట, జనవరి 17: వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈర్యాతండాకు చెందిన అజ్మీరా సమ్ములు చిన్న కూతురు లలిత(32)ను మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుండేడు శివారులోని బయ్యాలతండాకు చెందిన భూక్యా వీరన్నకు ఇచ్చి 11 ఏళ్ల క్రితం వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పుల బాధతో మనస్తాపం చెందిన లలిత ఇంట్లో క్రిమిసంహారక మందు తాగింది. చికిత్స కోసం ఆమెను ఎంజీఎం దవాఖానకు తరలించగా బుధవారం మృతి చెందింది. సమ్ములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

పట్టభద్రుల ఓటు నమోదు దరఖాస్తులను పరిశీలించాలి

హనుమకొండ, జనవరి 17 : ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఓటరు నమోదుకు చేసుకున్న దరఖాస్తులను ఏఈఆర్వోలు పరిశీలించి, నిర్ధారించాలని అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ (ఏఈఆర్వోలు), తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పరిధిలో డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఫిబ్రవరి 6లోగా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ఉంటుందని పేర్కొన్నారు. అభ్యంతరాలకు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు ఉంటుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4న వెల్లడించనున్నట్లు తెలిపారు. హనుమకొండ, పరకాల ఆర్డీవోలు ఎల్ రమేశ్, కే శ్రీనివాస్, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞానపీఠం అధిపతి బాధ్యతలు స్వీకరణ

న్యూశాయంపేట, జనవరి 17: తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతిగా ప్రొఫెసర్ భూక్యా బాబురావు బుధవారం వరంగల్ హంటర్‌రోడ్‌లోని విజ్ఞాన పీఠంలో బాధ్యతలు స్వీకరించారు. వర్సిటీ వీసీ తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టు రమేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీమంతుల దామోదర్, బాసాని సురేశ్, చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్‌రెడ్డి, గంపా సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ

నయీంనగర్, జనవరి 17: శ్రీరామ జన్మభూమితీర్థ క్షేత్రట్రస్టు వడ్డేపల్లి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాముడి అక్షింతలను వితరణ చేశారు. స్థానిక కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చరిత్రలో జనవరి 22వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించడం జరుగుతుందన్నారు. ట్రస్ట్ తెలంగాణ సహ సంయోజక్ ముడుపు యాదిరెడ్డి, వరంగల్ మహానగర సహ సంయోజక్ శ్రీరాం ఉదయ్, కార్యకారి సభ్యులు చందర్‌బాబు, భాస్కర్‌రావు, అర్చకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆత్మకూరు, జనవరి 17 : యువకులు క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మెన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూరులో ఏరుకొండ రవీందర్ గౌడ్ తల్లిదండ్రులు ఏరుకొండ వెంకటమ్మ-రాములు సోదరుడు ఏరుకొండ సాంబయ్య గౌడ్ జ్ఞాపకార్థం మండల కేంద్రంలో గ్రామస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి జట్టుకు రూ.2 వేలు, ద్వితీయ, తృతీయ విజేతలకు రూ. 1000 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ యువతకు క్రీడలు ఉల్లాసం, ప్రశాంతతను ఇస్తాయన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, చిమ్మని దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

జోగంపల్లి జాతర కమిటీ ఎన్నిక

శాయంపేట, జనవరి 17 : మండలంలోని జోగంపల్లి సమ్మక్క, సారలమ్మ మినీ మేడారం జాతర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్దకోడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దూదిపాల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చల్లా నర్సింహారెడ్డి, చెక్క రామ్మూర్తి, సహాయ కార్యదర్శిగా ముల్కనూరి నర్సయ్య, కోశాధికారిగా అమ్మ అశోక్, సహాయ కోశాధికారిగా మంద సదానందం, ముఖ్య సలహాదారుగా తడ్క రవి, సభ్యులుగా బజ్జూరి రాజేందర్, బుస్స కొమురయ్య, రాజోజు నరహరి, కోగిల నాందం, బొడ్డుల మొగిలి, ఎం సాంబయ్య, నూనె కిరణ్, జే పాణి ఎన్నికయ్యారు.

బిల్లులు చెల్లించేవరకు ఇక్కడే కూర్చుంటాం..

కేయూ రిజిస్ట్రార్ చాంబర్‌లో మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, జనవరి 17 : ఇటీవల మృతి చెందిన కేయూ లమ్సమ్ ఉద్యోగి కాలె మధుసూదన్ కుటుంబ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ చాంబర్‌లో బుధవారం ఆందోళనకు దిగారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. ఈ సందర్భంగా మృతుడి భార్య కోమల మాట్లాడుతూ తన భర్త కేయూ న్యాక్ అక్రిడిటేషన్ సంబంధించిన బోర్డులు, ఫ్లెక్సీలు చేయించారని, 8 నెలలు గడుస్తున్నా వాటికి సంబంధించిన రూ.20 లక్షల బిల్లులు రాక మనస్తాపంతో మృతి చెందాడని తెలిపింది. తన భర్త మృతదేహంతో కేయూలో శవయాత్ర చేస్తే ఏసీపీ సమక్షంలో రూ.10 లక్షలు ఇస్తామని వీసీ తాటికొండ రమేశ్, రిజిస్ట్రార్ శ్రీనివాస్ హామీ ఇచ్చి ఎనిమిది రోజులు గడుస్తున్నా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. అడిగితే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. రిజిస్ట్రార్ లేకపోవడంతో రాత్రి వరకు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు.

ఇక తపాలా సేవలు 12 గంటలు

వరంగల్ చౌరస్తా, జనవరి 17: వరంగల్‌లోని తపాలా డివిజన్ కార్యాలయంలో వినియోగదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ స్వామి వెంకట లక్ష్మీనరసింహారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయంలో పని వేళలను 12 గంటలకు పెంచామని, ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక కౌంటర్ పని చేస్తుందని తెలిపారు. లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్, స్టాంపులు, స్పీడ్, రిజిస్టర్ పోస్టు, పార్సల్ సర్వీసు, నూతన ఆధార్ నమోదు సేవలు రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఈ విధానం అమలు చేస్తున్న రెండో డివిజన్ కార్యాలయంగా వరంగల్ రికార్డు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 12 గంటల సేవలు సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కౌంటర్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్

లక్ష్మీనర్సింహస్వామి జాతరకు పోటెత్తిన భక్తులు

దామెర, జనవరి 17 : మండలంలోని ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి జాతరకు రెండోరోజు బుధవారం భక్తులు పోటెత్తారు. క్యూలో వచ్చి కొబ్బరికాయ కొట్టి, పసుపు, కుంకుమ, నైవేద్యం, నూతన వస్త్రాలు స్వామివారికి సమర్పించుకున్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి దర్శించుకునేందుకు రాగా ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. లక్ష్మీనర్సింహస్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. జాతరలో ఎస్సై కొంక అశోక్ బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం స్వామివారు ఏనుగు వాహనంపై తిరిగి ఆలయ ప్రవేశం చేశారు. సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పీటీసీ కల్పన, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, మాజీ సర్పంచ్ జక్కుల రాణీ రవీందర్, కునాటి సునీల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జన్ను విద్యాసాగర్, సిలివేరు నర్సయ్య, జన్ను విజయ్ పాల్గొన్నారు.

స్వామికి పూజలు చేస్తున్న చల్లా జ్యోతి

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని నిలిపివేయాలి

• బాధిత రైతులు డిమాండ్ • ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

పరకాల, జనవరి 17 : రైతుల భూములను బలవంతంగా తీసుకొని చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని నిలిపివేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి పచ్చని పొలాలను కేంద్ర ప్రభుత్వం గుంజుకుంటోందని, దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. అధికారులు ఇదేమీ పట్టించుకోకుండా రైతుల భూములను గుంజుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్తయ్యే వరకు అధికారులు వేచి చూడాలన్నారు. లేనిపక్షంలో అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైతులు బూర్గుల రాంచందర్ రావు, గంట సమ్మిరెడ్డి, బీ సమ్మిరెడ్డి, లక్కం వేణుగోపాల్, రఘు, సూర్యం పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసం.. రూ.1,04,800 మాయం

గీసుగొండ, జనవరి 17 : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లకు చెందిన దయ్యాల రాజేశ్ ఆన్‌లైన్ మోసానికి గురయ్యాడు. సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆన్‌లైన్‌లో పార్ట్ టైమ్ ఉద్యోగం ఇస్తామని రాజేశ్ ఫోన్‌కు ఈనెల 10న మెసేజ్‌లో లింకు రాగా క్లిక్ చేయగా కొన్ని టాస్క్‌లు పంపారు. పూర్తి చేస్తే డబ్బులు వస్తాయని ఉండడంతో వాటిని పూర్తిచేశాడు. వెంటనే రాజేశ్ ఖాతాకు రూ.3999 వచ్చాయి. తర్వాత సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీరు డబ్బులు పంపితే మీ ఖాతాకు డబుల్ అమౌంట్ పంపుతామని చెప్పటంతో నమ్మి నాలుగు దఫాలుగా రూ. లక్షా 4,800 పంపాడు. తిరిగి డబ్బుల